01ATP02F_01ATP02F.qxd 02-05-2024 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 03 మే 2024 పేజీలు : 04

టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి విస్తృత ప్రచారం

ఓటు వేయమని అడుగుతున్న పల్లె సింధూరరెడ్డి.

పుట్టపర్తి రూరల్ మే 02 ప్రభాతవార్త

టిడిపి కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి మున్సిపాలిటి పరిధిలోని పలు గ్రామల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు గురువారం బ్రాహ్మణపల్లి తాండ లో ఉదయం ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అందే పథకాలతో పాటు జరిగే అభివృద్ధి గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆమె పెద్దకమ్మవారిపల్లిలో ప్రచారం చేపట్టారు. ఆ గ్రామంలో ఆమె కు గ్రామస్తులు మహిళలు ఘనంగా స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలో చూపిస్తున్న ప్రజాధారణ చూసి ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ ఈ ఐదేళ్ళ జగన్ పాలనలో నియోజకవర్గం ఏలాంటా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని నియంత్రించడంలో వైసిపి ప్రభుత్వ విఫలమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మ్యానిఫెస్టోలోని పథకాలన్ని అమలు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజినేయులు, మాజి మున్సిపల్ చైర్మెన్ పిసి గంగన్న, బెస్త చలపతి, మాజి పుడా చైర్మెన్ సుధాకర్ నాయుడు. మాజి జడ్పిటిసి చెన్నకేశవులు, సామకోటి ఆదినారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, నాయకులు గూడురు ఓబుళేసు, ఆవుల సుబ్రమహ్యం, ఆంబులెన్స్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెత్తందారి వ్యవస్థకు కేశవ్ నిలువెత్తు నిదర్శనం

- పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి..!
- కౌకుంట్ల పంచాయతీలో ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి
- హాజరైన ఎంపీ గోరంట్ల మాధవ్, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

మైలారంపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త

అటు రాష్ట్రం ఇటు ఉరవకొండ నియోజకవర్గంలోనూ పెత్తందారులకు, పేదలకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి మంచి చేసే వారిని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అభ్యర్థించారు. గురువారం ఆయన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సొంత పంచాయతీ కౌకుంట్లలోని మైలారంపల్లి, రాచేపల్లి, వై.రాంపురం, చిన్న, పెద్ద కౌకుంట్లలో రోడ్‌షో, ఇంటింటి ప్రచారం నిర్వహించగా అపూర్వ స్పందన, గజమాలలతో ఘన స్వాగతం లభించగా హిందూపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్, ఉమ్మడి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తన సొంత పంచాయతీలోని గ్రామాలకు రోడ్లు కూడా వేసుకోలేని అసమర్థుడు కేశవ్ అని తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండటానికి పెత్తందారి వ్యవస్థకు నిలువెత్తు రూపమైన కేశవే కారణమన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కౌకుంట్ల పంచాయతీలో పదుల కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డీబీటీ, నాన్ డీబీటీ కింద నేరుగా లబ్దిదారులకే ప్రయోజనం కల్పించడం జరిగిందన్నారు. తనకు ఓట్లువేసి గెలిపిస్తే మైలారంపల్లి నుంచి వై.రాంపురంకు కొత్త రోడ్డు వేయించే బాధ్యత తనదన్నారు. మైలారంపల్లి ముంపు ప్రాంతానికి ఆర్‌అండ్‌ఆర్ పునరావాసం కింద కొత్త ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మేము మంచి చేసివుంటే ఓటువేసి ఆదరించాలని చెబుతున్నారని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గోరంట్ల మాధవ్, బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఎవరికీ భయపకుండా ఆత్మ సాక్షిగా ప్రతినిత్యం ప్రజల్లో ఉండే వై.విశ్వేశ్వరరెడ్డికు ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి ప్రజా పాలనను కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందని లేకుండా పెత్తందారుల కబంధ హస్తాల్లో నలిగిపోయి ఎదుగూ బొదుగులేని జీవితం గడపాల్సి వస్తుందన్నారు. కాగా సాయంత్రం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఛైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి విడపనకల్లు మండలం జనార్ధనపల్లి, మాళాపురం, విడపనకల్లులో విజయ సంకల్ప యాత్రలో భాగంగా రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి 8వ వార్డు వీరశైవ కాలనీ, మాస్టర్ సీవీవీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించగా స్థానిక సర్పంచ్ మీనుగ లలిత, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు ఆధ్వర్యంలో మూగబసవన్నకట్ట, చర్చి సర్కిల్, ఎస్సీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం కొనసాగింది.

పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పుట్లూరు, మే 2 ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గురువారం ఆయన మండలంలోని ఎస్.గూడూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు వేసేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఫర్నీచర్, తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఓటు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎంపిడిఒ దస్తగిరి, సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి, ఆర్ఐ కిష్టప్ప, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్ర సాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బలోపేతం అవుతున్న తెలుగుదేశం పార్టీ

- గురువారం ఒక్కరోజే మూడు వందల కుటుంభాలు చేరిక
- సురేంద్రబాబు ఎంట్రీ ఇచ్చినప్పటి నుండి 35వేలకు చేరుకున్న చేరికలు

వైకాపా నుండి టిడిపిలో చేరుతున్న వారికి కండువాలు కప్పి అహ్వానిస్తున్న టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

35వేలకు చేరుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహంతో పాటు ప్రజల్లో కూడా అదరణ పెరుగుతోందని బావిస్తున్నారు.

మహిళలకు కూడా పార్టీ కండువాలు కప్పి అహ్వానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 2 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీఅభ్యర్థిగా ప్రముఖకాంట్రాక్టర్, వ్యాపారవేత్త అమిలినేనిసురేంద్రబాబును ప్రకటించిన అనంతరం పెద్దఎత్తున ఎంట్రీ ఇచ్చాక అంచలంచెలుగా క్యాడర్ మద్దతుగా రావడంతో టిడిపి కొత్తతరహాలో బలోపేతానికి మార్గం సుగమమయింది. ఇతర పార్టీల నుండి చేరికలు కూడా విపరీతంగా పెరిగిపోవడంతో పార్టీ మరింత బలోపేతం అయినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గురువారం ఒక్కరోజే 300 కుటుంభాలు చేరడంతో ఇప్పటిదాకా నియోజకవర్గ వ్యాప్తంగా చేరిన వారు

వాలంటీర్లపై పగ... పండుటాకులకు సెగ..

- పేదల పింఛను లబ్ధికి 'చంద్ర'గ్రహణం - మండుటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు

రాయలచెరువు గ్రామీణ బ్యాంకులో పింఛనుదారుల అవస్థలు , ఎస్బీఐ సేవా కేంద్రం వద్ద వృద్ధుల ఆతృత ,ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు పక్కీరప్ప

తాడిపత్రి,మే2, ప్రభాతవార్త:

సామాజిక పింఛన్ల పంపిణీలో కీలకంగా మారిన వాలంటీర్లపై ప్రధాన ప్రతిపక్షం పగపట్టడంతో ఆ సెగ పండుటాకు ల్లాంటి వృద్ధులపై పడుతోంది. వాలంటీర్ల ద్వారా ఎలాంటి నగదు పంపిణీ జరగరాదనే నిమ్మగడ్డ ఫిర్యాదుకు స్పందించిన ఈసీ వారిని దూరం పెట్టడ ంతో అవ్వాతాతలకు అవస్థలు తప్పడం లేదు. గత నెలలో మండే ఎండలో పింఛన్లు తీసుకోవడానికి వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 39 మంది లబ్ధిదారులు మృత్యువాత పడ్డారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఈ నెల పింఛన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో పింఛను లబ్ధికి చంద్రగ్రహణం పట్టిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఃతాడిపత్రి నియోజకవర్గంలోనూ అదే దుస్థితి..! తాడిప త్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 40,458 మంది పింఛను లబ్ధిదారులకు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. లబ్ధిదారుల బ్యాంకులఖాతాల్లో పింఛను సొమ్ము జమచేయడంతో వారు బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. వృద్ధులు, వికలాం గులు మండుటెండలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జగన్ ప్రభుత్వ హయాంలో వాలంటీర్ల ద్వారా ఇంటివద్దకే వచ్చే పింఛను అందకుండా చేసిన వారు మట్టికొట్టుకు పోతారని వృద్ధులు పలుచోట్లశాపనార్థాలు పెడుతుండటంవిశేషం. ప్రధానంగా నియోజకవర్గంలోని 19,464 మంది వృద్ధులు, 7,897 మంది వికలాంగులు తీవ్ర అవస్థలు పడే దుస్థితి ఏర్పడింది. నియోజకవర్గంలోని యాడికి, రాయలచెరువు బ్యాంకుల వద్ద సాంకేతిక సమ స్యలు తలెత్తాయని బ్యాంకు అధికారులు చేతులెత్తేయడంతో బిజినెస్ కరస్పాండెంట్స్ చుట్టూ, ఖాతాదారుల సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వచ్చింది. సందట్లో సడేమియా అంటూ కొందరు సేవాకేంద్రాల నిర్వహకులు సొమ్ము జమైందా లేదా అని తెలియచెప్పడానికి ఒక ధర, సొమ్ము తీసివ్వడానికి మరో ధర నిర్ణయించి లబ్ధిదారుల నుంచి వసూలు చేయడం గమనార్హం. ఆస్థమా, బీపీ రోగులు, చక్కెర వ్యాధిగ్రస్తుల తిప్పలు చెప్పనలవి కాలేదు. పింఛను లబ్ధిదారులతో బ్యాంకులన్నీ కిటకిటలాడటంతో బ్యాంకర్లు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల వద్ద ఈ అవస్థలన్నింటికీ చంద్రబాబే కారణమంట అంటూ, మళ్లీ జగనొస్తేనే ఇంటివద్దకు పింఛను వచ్చేదంటూ బాధితులు ఒకరితో ఒకరు చర్చించుకోవడం కనిపించింది.

ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

- బాబువి మోసపూరిత హామీలు - ఎన్నికల ప్రచారంలో మగ్బుల్ అహ్మద్

ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మగ్బుల్ అహ్మద్ , ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బత్తల హరి ప్రసాద్

కదిరి, మే 02 ప్రభాతవార్త

ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని, ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభజవృద్ధి పథంలో నడిపిస్తానని కదిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభజ వృద్ధి బిఎస్.మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం కదిరి నియో జకవర్గంలోని ఎన్పి కుంట మండలం వెలిచెలమల గ్రామంలో, కదిరి మున్సిపల్ పరిధిలోని మూర్తి పల్లిలో గడపగ డప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్బుల్ అహ్మద్ గ్రామంలోకి ప్రవేశించగానే పూలు జల్లుతూ బాణ్బా సంచాలు పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మగ్బుల్ అహ్మద్ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ వైసీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ..చంద్రబాబు నాయుడు ఉరవకటించిన మేనిపె స్టో ఓ బూట కమని విమర్శించారు. ఎలాగైనా అధికారాన్ని దక్కిం చుకోవాలన్న తపనతో ప్రజలను మరోసారి దగా చేసేలా సూపర్ సిక్స్ హామీలతో మీ ముందుకు వస్తున్నారని మండి పడ్డారు. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానిని అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను వంచించిన బాబుకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఒకే మేనిఫెస్టో నినాదం ఎన్నికల బరిలో దిగిన కేంద్రంలోని బిజెపితో పొత్తుపెట్టుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇందుకు విరుద్ధంగా ఏపికి ప్రత్యే క మేనిఫెస్టో విడుదల చేయడం చూస్తుంటే అంతా బూటక మని స్పష్టం అవుతోందన్నారు. ఎన్నికల్లో బిజెపిని ఒక పావులా వడుకుంటున్నారన్నా రు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజలజీవన ప్రమాణా లు మెరుగు పడ్డాయన్నారు. ఏదైతే చేయగలుగుతారో దాన్ని మాత్రమే మేనిఫెస్టోలో చేర్చి పవిత్ర గ్రంథాలుగా భావిస్తూ అధికారం చేపట్టిన తర్వాత అందులోని ప్రతి పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేసిన ఘతన ముఖ్యమంత్రి వైఎస్.జ గన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ జరిగేం దుకు ప్రతి కార్యకర్త సైనికుళ్లా చొరవ తీసుకుని ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్ని కల పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వ ర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల కృష్ణ, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల ఈశ్వర్‌రెడ్డి, సర్పంచు ఈశ్వర్‌నాయక్, వైస్ చైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పరికి సాధిక్, షాను, బండారు మురళీ, ఓం ప్రకాష్, బొబ్బిలి రవి, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

13వ వార్డులో.. కదిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్. మగ్బుల్‌కు మద్దతుగా బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసా ద్; డాక్టర్ బత్తల వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజి మున్నీసా పరిధిలోని మున్సిపల్‌పరిధిలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వార్డులో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ఎ న్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ బత్తల హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలందరూ గమనించి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకోవాల ని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రతి గుమ్మానికి సంక్షేమ పథకాలు చేర్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మె ల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్‌కు పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బందోబస్తు ఏర్పాట్లు చేసుకోండి

- ఎన్నికల రోజు చిన్న ఘటనలకు సైతం తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోండి - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్
- బుక్కరాయసముద్రం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ

భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

అనంతపురం, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లవద్ద ప్రణాళికాబద్ధంగా బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. గురువారం ఆయన బుక్కరాయ సముద్రం మండలంలోని వెంకటాపురం, చెన్నంపల్లి, కెకె ఆగ్రహం, బుక్కరాయ సముద్రంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్‌కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగు రోజుకి బారికేడింగ్, తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరా తీశారు. ఆయా గ్రామాలలో గత ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఘటనను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికలలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలకు భరోసా కలిగేలా కృషి చేయాలన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఎన్నికల వేళ అల్లర్లు, గోడవలకు దూరంగా ఉండాలని సూచించాలన్నారు. జిల్లా ఎస్పీతోపాటు బుక్కరాయసముద్రం యుపిఎస్‌సిఐ వెంకటేషులు వెంటవెళ్లారు.

02ATP27_02ATP27.qxd 02-05-2024 PM 11:54 Page 1

Name of the Constituency-156 : MADAKASIRA (SC)
Name of the candidate : M.S.RAJU

Sl. No			
1.		Criminal antecedents	
	a.	Nature of the offences	1. Sec.188, 341 IPC 2. Sec.151 of Cr.P.C. 3. Sec.353, 341, 188 r/w 34 IPC 4. Sec.188, 143, 341, 153(a) r/w 149 IPC 5. Sec.341 r/w 34 IPC 6. Sec.341, 188 r/w 34 IPC 7. Sec. 341, 188 r/w 34 IPC 8. Sec143, 188, 448, 353, 290 r/w 149 of IPC & 32 of P A 1861 9. Sec.151 of Cr.P.C 10. Sec.341, 188 r/w 34 IPC 11. Sec.341 r/w 34 IPC 12. Sec.188 of IPC 13. Sec147, 148, 323, 324, 342, 364, 307, 384, 506 r/w 149 of IPC 14. Sec. 188 IPC r/w 252 Cr.P.C 15. Sec.183, 341 r/w 34 IPC 16. Sec.188, 341 r/w 34 IPC 17. Sec 188 IPC 18. Sec.188, 341 r/w 34 IPC 19. Sec.188, 295-A, 341 r/w 34 IPC 20. Sec.153, 505, 509 r/w 34 IPC 21. Sec.341, 188 r/w 34 IPC 22.Sec.353, 341, 188 r/w 34 IPC 23. Sec.341, 188 r/w 34 IPC 24. Sec.341 r/w 34 IPC 25 to 45 Under Section 151 of Cr.P.C. 46. Sec.341 r/w 34 of IPC 47. & 48 Sec. 151 of Cr.P.C. 49. Sec.341 r/w 34 IPC 50. Sec.341 r/w 34 IPC 51. Sec. 151 of Cr.P.C. 52. Sec. 3(1) (r) of SC ST (POA) Act.
	b.	Case no.	1.FIR No.248/2023 2.FIR No.2/2023 3.FIR No.2872022 4.FIR No.233/2021 5.FIR No.106/2023 6.FIR No.145/2023 7.FIR No.206/2022 8.FIR No.316/2022 9.FIR No.111/2022 10.FIR No.11/2023 11.FIR No.303/2019 12.FIR No.214/2016 13. CC No. 71/2018 14. STC No.183/216 15. STC No.409/2019 16. STC No.536/2023 17. FIR No. 53/2017 18. CC No. 1077/2023 19. CC No. 889/2022 20. CC No.889/2022 21. PT 824/2023 22. PT CC No.484/2023 23. CC No.904/2023 24. CC No.145/2023 25. FIR No.226/2012 26. FIR No.451/2016 27. FIR No.251/2011 28. FIR No.337/2020 29. FIR No.120/2017 30. FIR No.287/2018 31. FIR No.378/2018 32. FIR No.112/2011 33. FIR No.391/2010 34. FIR No.242/2019 35. FIR No.239/2019 36. FIR No.108/2020 37. FIR No.244/2019 38. FIR No.37/2016 39. FIR No.41/2012 40. FIR No.8/2012 41. FIR No.57/2017 42. FIR No.251/2015 43. FIR No.127/2011 44. FIR No.207/2012 45. FIR No.269/2023 46. FIR No.106/2023 47.FIR No. 67/2023 48. FIR No. 121/2011 49. FIR No.106/2023 50. FIR No. 145/2023 51. FIR No.2/2023 52. FIR No.494/2020
	c.	Name of the Court	1 to 52 Not Applicable
	d.	Whether charges have been framed or not (Yes/No)	Except in Sl No. 13 to 16, 18 to 24 charge sheets are not filed. In Sl No. 25 to 45 Action was dropped
	e.	Date of conviction, if any	NA
	f.	Details of punishment undergone, if any	NA
	g.	Any other information required to be given	NA
2.		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications. Achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The criminal cases foisted against the candidate are politically motivated.
3.		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The candidate is a senior Party worker. Most of the criminal cases are foisted for political reasons more particularly between the period of 2019 to 2024.

లేపాక్షి పిహెచ్‌సిలో ఆలయ చైర్మన్ రామానందన్ అన్నదానం

లేపాక్షి, మే 2 ప్రభాతవార్త

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో దాదా పు 70 మంది గర్భవతులు, బాలిం తలకు గురువారం లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్‌లు గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నా రు. తల్లిబిడ్డ క్షేమంగా వుండాలంటే డాక్టర్ల సలహాలను పాటించాలన్నారు. అనంతరం లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ మిత్రబృందం గర్భవతులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు

కుందుర్పి, మే 2 ప్రభాతవార్త

టిడిపిలో చేరుతున్న దృశ్యాలు

మండల కేంద్రం లో వైసీపీకి భారీ షాకిచ్చారు. ఆ పార్టీ కార్యకర్తలు. కుందు ర్పి మండలం మల యనూరు గ్రామానికి చెందిన 12 కుటుం బాలు, కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన 52 కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. మహిళలు అధికసంఖ్యలో పార్టీలోకిచేరారు. కొలిమిపాళ్యం గ్రామాని కిచెందిన వైసీపీ యువనాయకుడు మాల తిప్పయ్య బాలరాజు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వీడి టిడిపిలో చేరడం జరిగింది. సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కుందుర్పిమండల టిడిపిఅధ్యక్షులు జి. ధనుంజయ, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు జి.ధనుంజయ, స్థానిక గ్రామ కమిటీఅధ్యక్షులు ఎన్.గిడ్డప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టిడిపిలో చేరిన 10 వైసీపీ కుటుంబాలు

కళ్యాణదుర్గం టౌన్, మే 02 ప్రభాతవార్త

మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీ పార్టీకి రాజీనామాచేసి గొల్లరాజశేఖర్ యాదవ , హరిజన రామాంజినేయులు, హరిజన నరదానప్ప, మల్లికార్జున, మహేష్, హరిజన అనిత, రామన్న, రామాంజినేయులు తదితరులు కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు.

కాంగ్రెస్‌ను వీడి టిడిపిలోకి చేరికలు

కాంగ్రెస్‌ను వీడి టిడిపిలో చేరుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, మే 02 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని కోట వీధికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలోకి చేరారు. వారిని కళ్యాణ దుర్గం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈచేరికలు కాంగ్రెస్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. చేరిన వారిలో ప్రసాద్,తిప్పేస్వామి,సురేష్,అరవింద్, మంజు, తిప్పక్క, లలిత, ప్రమీళ, భారతిపద్మావతి వెంకటేష్,జగదీస్, సుదర్శన్, భాస్కర్, రవితేజ ఉన్నారు.

నలుగురు వాలంటీర్లు రాజీనామా...

రాయదుర్గం రూరల్, మే 02 ప్రభాతవార్త:

మండలంలోని 74ఉడేగోళం గ్రామ సచివాలయానికి చెందిన నలుగురు వాలంటీర్లు గురువారం రాజీనామా చేసినట్లు ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. 74ఉడేగోళం సచివాలయానికి సంబందించిన నలుగురు వాలంటీర్లు గజేంద్ర కుమార్, శివరాజు, మైలారప్ప, ఆయతపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ అజయ్ వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేసి రాజీనామా పత్రాన్ని ఎంపిడిఓ అల్లాబకాష్‌కు అందించినటున్న తెలిపారు. అనంతరం వారి వద్ద నుండి సెల్ పోన్లు తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకుని రాజీనామాలు ఆమోదించినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపిఓ దేవరాజ్....

రాయదుర్గం రూరల్, మే 02 ప్రభాతవార్త:

ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న ఏపిఓ దేవరాజ్

మండలంలోని కెంచానపల్లి, ఆయత పల్లి తదితర గ్రామా ల్లో గురువారం ఉదయం ఉపాధి హామీ పనులను ఏపిఓ దేవరాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం కేటాయించిన కొలతను 100% పూర్తిచేస్తే 300రూఎపాయలు కూలీ వస్తుందని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కూలీలు ఉదయాన్నే ఉపాధి హామీ పనులకు వచ్చి పనులను పూర్తిచేసుకుని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పీల్డ్ అసిస్టెంట్లు ఉపాదయాన్నే కూలీ చేస్తున్న పనులను ప్రతి నిత్యం తనిఖీ చేసి వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పనులు కల్పించడంలో పీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలఉ తీసుకుంటామన్నారు.

అధికారుల నిర్లక్ష్యం....
మల్లేశ్వర ఆలయంలో తాగు నీటీ కష్టాలు

మల్లేశ్వర ఆలయ దృశ్యం,తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న పర్యాటకులు

కంబదూరు,మే 2,ప్రభాతవార్త:

భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కొనసా గుతున్న కంబదూరు మల్లేశ్వర ఆలయంలో తాగునీటి కస్టాలు తాండవిస్తు న్నాయి.ఆలయం లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ప్రతి రోజు వేసవి కాలంలో ఆలయాన్ని సందర్శిం చే పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం అలనా పాలనా చూబ వలసిన ఆధికా రులే చుట్టపు చూపుగా వస్తుండడంతో అభివృ ద్ధి కోరబడిందని భక్తులు అంటున్నారు.మరోకవైపు శుద్ద జల కేంద్రం మంజూ రైనప్పటికి దానిని నిర్మాణం చేపట్టడంలో పురావస్తు శాఖ అధికారులు మొండి వైఖరి ప్రవర్తిస్తూన్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.ఇదివరకే ఏడాది కిందట మీడియా సమావేశం ఏర్పాటు చేసి కొద్ది రోజుల్లో వాటరన ప్లాంట్ నిర్మాణం చేపడుతామని చేప్పి పురావస్తు శాఖ ఆధికారులు కనబడ కుండా పోయారని ప్రజలు అంటున్నారు.రాజకీయ నాయకులు,విఐపిలు దర్శించే ఆలయాలకు మాత్రమే ఆదికారులు సకల సౌకర్యలు సమకూరుస్తు న్నారని మిగతా ఆలయాల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కంబదూరు మల్లేశ్వర ఆలయం కేంద్ర పురావస్తూ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతూ కొన్ని ఏళ్లు అవుతున్నప్పటికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని పర్యాటకులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా కేంద్ర పురవస్తూ శాఖ ఆధికారులు కళ్ళు తెరచి మౌలిక సదుపాయాలను కల్పించాలని పర్యాటకులు,ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలి.. సీఐ

కాదలూరులో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సీఐ ప్రసాద్‌బాబు

దొడగట్ట ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రసాద్‌బాబు

డి.హీరేహాళ్, మే 02 ప్రభాతవార్త:

ఈ నెల 13న జరగను న్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్‌బాబు పిలుపునిచ్చారు. గురువా రం జిలాన్ల ఎస్పీ ఆదేశాల తో కళ్యాణ దుర్గం డిఎస్పీ శ్రీని వాసుల పర్యవేక్షణలో డి.హీరేహాళ్ మండ లంలోని సమస్యాత్మక గ్రామాలు కాదలూరు, దొడగట్ట గ్రామాల్లో సీఐ, మండల ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బంది, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారుల్లో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సమస్యత్మక గ్రామాల్లో ముందు జాగ్రత్తలు చేపట్టినటఉ్లు సీఐ తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగిట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేయగమే పోలీసుల సంకల్పమని ఆయన చెప్పారు. ఎన్నికల ముందు పోలింగ్ రోజు ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సామాన్య ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాల పోలీసులు పాల్గొన్నారు.

వైకాపాలో చేరిన తెదేపా నాయకులు...

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మెట్టు

గుమ్మఘట్ట, మే 02 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన కృష్ణ మినన్ ఆధ్వర్యంలో పలువు రు టిడిపి నాయకులు ఆ పార్టీని వీడి వైకాపాలో చేరారు. మండలంలోని మాజీ రేషన్ డీలర్ గాలి చెన్నమల్లప్ప తదిత రులు వైయస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నియోజకవర్గం వైయస్ఆర్ పార్టీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వైకాపా కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పేర్కొన్నారు.

వాలంటీర్ల స్వచ్ఛంద రాజీనామాలు...

కణేకల్లు, మే 02 ప్రభాతవార్త:

రాజీనామా పత్రాలను అందిస్తున్న వాలంటీర్లు...

మండల పరిధి లోని యర్రగుంట గ్రామంలోని యర్ర గుంట-1, యర్రగుం ట-2 గ్రామ వాలం టీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి పంచాయితీ సెక్రెటరి సల్మాన్ సుల్తాన్‌కి రాజీనామా పత్రాలను అందించారు. వైస్ ఎంపిపి రాధకేశవరెడ్డి, గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ వైయస్ఆర్‌సిపిలో చేరుటకు మాకు మేముగా సిద్దం కావడానికి స్వచ్ఛందంగా ఉద్యోగరాజీనామాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, భీమిరెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

బలోపేతం అవుతున్న తెలుగుదేశం పార్టీ

-గురువారం ఒక్కరోజే మూడు వందల కుటుంబాలు చేరిక

మహిళలకు కూడా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్, వ్యాపార వేత్త అమిలినేని సురేం ద్రబాబు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటిం చిన అనంతరం పెద్ద ఎత్తున ఎంట్రీ ఇచ్చాక అంచలంచెలుగా క్యాడర్ మద్దతుగా రావడంతో టిడిపి కొత్తతరహాలో బలోపేతానికి మార్గం సుగమమయింది. ఇతర పార్టీలనుండి చేరికలుకూడా విపరీతంగా పెరిగిపోవ డంతో పార్టీ మరింత బలోపేతం అయినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గురువారం ఒక్కరోజే 300 కుటుంభాలు చేరడంతో ఇప్పటిదాకా నియోజక వర్గ వ్యాప్తంగా చేరిన వారు 35వేలకు చేరుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహంతో పాటు ప్రజల్లో కూడా అదరణ పెరుగుతోందని బావిస్తున్నారు.

జరిగింది మూడు సమీక్షలు....

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు...

బొమ్మనహాళ్, మే 02 ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందు వల్ల వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు శాఖలకు సంబంధించిన సమీక్ష సమావేశం జరిగింది. తాగునీటి, వైద్య, ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘునాథ్, పశువైద్యాధికారి వెంకటరెడ్డిలు మాత్రమే హాజరయ్యారు. ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ, వైద్యాధికారులు హాజరు కాకుండా ఎన్నికల పేరుతో వారి సిబ్బందిని పంపించి చేతులు దులుపుకున్నారు. జరిగిందే మూడఉ సమీక్ష సమావేశాలకు ఆ శాఖల ప్రధాన అధికారులు గైర్హాజరు కావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. వైద్యాధికారులు ఎప్పుడూ కూడా సమావేశాలకు రావడం లేదని, ఇంకా ఆసుపత్రులలో ఎంత మాత్రం విధులు నిర్వహిస్తున్నారో కొందరు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో నాటు సారా తయారీ స్థావరంపై దాడులు

- 1000 లీటర్ల సారా ఊట ధ్వంసం.. 50 లీటర్ల నాటుసారా స్వాధీనం

- ఒకరి అరెస్టు కేసు నమోదు

నాటుసారా ఊటలను ధ్వంసం చేస్తున్న దృశ్యం

అనంతపురం, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశా ల మేరకు కంబదూరు పోలీసులు ఆ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పల్లూరు గ్రామ పొలాల్లో ఉన్న నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించారు. 1000 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి, 50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై ఆంజినేయులు తెలిపారు.

ఐఐటి అకాడమి ప్రవేశ పరీక్షలో 39 మంది విద్యార్థులు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, మే 02 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల/అంబేద్కర్ గురుకులాల్లో 2 సంవత్సరాలోల ఇంటర్‌తోపాటు ఐఐటి-జెఈఈ, నీట్ శిక్షణ క ఓసం ఉద్దేశించిన ఐఐటి-నీట్ అకాడమి ప్రవేశ పరీక్షలో అనంతపురం సత్యసాయి జిల్లాల అంబేద్కర్ గురుకులాల నుంచి మ ఒత్తం 39 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లాల డిసిఓ అంగడి మురళీ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చిన్న టేకూరు, అడవి తెక్కలపాడు, ఈడుపుగల్లు ఐఐటి, ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ నీట్ అకాడెమిలలో 2 సంవత్సరాలలో ఇంటర్‌తోపాటు ఐఐటి-జెఈఈ, నీట్‌ఉచిత శిక్షణ, రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వబడుతుందని తెలిపారు.

వీరాంజినేయులును గెలిపిద్దాం.. సెంటిమెంట్‌ను నిలబెడుదాం

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 2 ప్రభాతవార్త

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగాపోటీ చేస్తున్న వీరాంజి నేయులను గెలిపి ద్దాం.. శింగన మల సెంటిమెంట్‌ను నిలబెడ్దామని రాష్ట్ర ప్రభుత్వ విద్యాస లహాదారులు ఆలూ రుసాంబ శివారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయ న వైఎస ఆర్‌సిపి నేతలతో మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా ఈ నియోజక వర్గంలో ఏ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధిస్తారో.. రాష్ట్రంలో అదే పార్టీ అధికా రం చేపడుతుందని అన్నారు. మరోసారి మనమందరం కష్టపడి పని చేసి ఇంటింటికీ వెళ్లి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి ఇప్పటి వరకు అందించి నసంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే కొత్తగా ప్రకటించిన సంక్షేమ పథకాలను వారికి తెలపాలని సూచించారు. జగన్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని నియోకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులను అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణను గెలిపించుకుని మరొక్కసారి శింగనమల సెంటిమెంట్‌ను నిలబెట్టి, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కెజిబివి ఉద్యోగులకు ఒక్కరోజు గ్యాప్‌తో రీ ఎంగేజ్‌మెంట్ ఇవ్వాలి

కె.విజయ్

అనంతపురం న్యూటౌన్, మే 02 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కెజిబివిలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఏప్రిల్ 29 న టెర్మినేషన్, మే ఒకటో తేదిన రీ ఎంగేజ్‌మెంట్ అంటే ఒక్క రోజు విరామంతో రీ ఎంగేజ్‌మెంట్ గత కొన్నేళ్లుగా చేస్తున్నారని, కానీ ఈ సంవత్సరం కేవలం 40 రోజులకు మే 1 నుంచి జూన్ 11 వరకు రీ ఎంగేజ్‌మె ంట్ ఇచ్చి తర్వాత తదుపరి ఉత్తర్వులు ఇస్తామని ప్రొసీడింగ్ ఇవ్వడం అన్యాయమని ఉద్యోగుల జేఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్ కె.విజయ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏ శాఖలో ఇటువంటి పద్ధతి అనుసరించటం లేదన్నారు. 40 రోజుల రీ ఎంగేజ్‌మెంట్ ఉత్తర్వులు కెజిబివి మహిళా ఉద్యోగులందరినీ తీవ్రభ యాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ఒక్కరోజు గ్యాప్‌తో రీ ఎంగేజ్‌మెంట్ ఇవ్వాలి 40 రోజులు రి ఎంగేజ్‌మెంట్ ఉత్తర్వు లను ఉపసంహరిం చుకోవాలన్నారు.

జయలక్ష్మి మృతికి సంతాపం

- కుటుంబసభ్యులను పరామర్శించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

నివాళులు అర్పిస్తున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 2 ప్రభాతవార్త

అనంతపురం జనసేన పార్టీ నాయకులు కలిమిశెట్టి సుధీర్ తల్లిగారైన జయలక్ష్మి గురువారం హఠాన్మరణం చెందారు. విష యం తెలుసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్‌తో పాటు టిసి రామ కృష్ణ, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, తదితరులు జయలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలిమిశెట్టి సుధీర్ కుటుంబానికి జనసేన అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శులు కిరణ్‌కుమార్, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, వల్లంశెట్టి వెంకటరమణ, నాయకులు హిద్దూ, దేవరాయల్, వంశీ, ఉదయ్, డిజె రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసీపీలోకి చేరిక

టిడిపి నుండి వైసీపీలోకి చేరిన నాయకులు

బుక్కరాయసముద్రం, మే 2 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని భద్రంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెరి కూరి వెంకటేష్,చెరుకూరి వెంకట రాముడు,బుల్లే ఉపేంద్ర,బుల్లే రామాంజినేయులు వారి కుటుం బసభ్యలు గురువారం ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలోకి కండువా కప్పి వారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసీపీ పార్టీలోకి చురుతున్నట్టు వారు తెలిపారు.జగనన్న చెప్పారంటే చేస్తా రని నమ్మకంతో రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ముఖ్య మంత్రిగా జగనన్నను ఎమ్మెల్యేగా వీరాంజనేయులను గెలుపించుకుం టామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **SWAMI PARIPOORNANANDA SARASWATHI, S/o Balachandra, 2-514, Sreepeetham Pithapuram Road, Ramanayya Peta, Kakinada, AP - 5333005**

Name of political party : **INDEPENDENT**

Name of Election : **General Elections to the Legislative Assembly of Andhra Pradesh state 2024**

Name of Constituency : **157 - HINDUPUR CONSTITUENCY**

I, **SWAMI PARIPOORNANANDA SARASWATHI**a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1	COURT - XVII ADDL.CHIEF METROPOLITAN MAGISTRATE COURT NAMPALLY, HYDERABAD	Not Allotted	PENDING TRIAL	A Dharna organized near plot no 128, Road no 74 Hyderabad's Jubilee Hills saw Sri Paripoornanda Swami and his followers rallying against Kathi Mahesh's derogatory remarks on Lord Ram and Goddess sita. Despite lacking official permission, they planned a rally from plot no 129 to Yadagiri Gutta, risking public inconvenience and traffic disruption. The event may stirred controversy with provocative speeches and religious denigration, sparking tensions with in the community
2	VI ADDITIONAL METROPOLITAN CUM J.F.C.M. SPECIAL MOBILE COURT CYBERABAD.	1856/2020	PENDING TRAIL	Accused A-1 Swami Paripoornanda Saraswathi and others formed an unlawful assembly, initiating a procession without proper permission. Their actions inconvenienced the public, disrupting daily activities and causing nuisance within the Saroornagar P.S. limits until they reached Rajiv Chowk. Allegedly, they wrongfully restrained and created public nuisance, violationg the Hyderabad City Police Act with common intention.

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Format C-1

Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **VELURU MURALI PRASAD REDDY, D.No.13/896-5, Sai Nagar, Tadipatri - 515411, Ananthapuramu District (A.P.)**

Name of political party : **INDEPENDENT**

Name of Election : **Election to the House of the People**

Name of Constituency : **19 - ANANTAPUR**

I, **VELURU MURALI PRASAD REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1	Court of the Judicial First Class Megistrate,Tadipatri	C.C.No 433/2016	Pending Trail	U/s 420 IPC Cheating and dishonestly inducing delivery of property
2	Charge Sheet is not filed	Cr.No. 854/2020 of Tadipatri Town P.S.	Under Investigation	U/s 147, 18, 307, 506 r/w 34 IPC Section 147:Guilt of Rioting Section 148: Guilt of rioting being armed with a deadly weapon Section 307: Attempt to murder,Section 506:Criminal intimidation

B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of the Court and Date of order	Description of Offence(s) & punishment imposed	Maximum Punishment imposed
	NIL	NIL	NIL

Format C-1

Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **B.RAGHAVENDRA PRASAD, 16/275-70, Nandalapadu, Tadipatri - 515411, Ananthapuramu District (A.P.)**

Name of political party : **INDEPENDENT**

Name of Election : **Election to the House of the People**

Name of Constituency : **19 - ANANTAPUR**

I, **B.RAGHAVENDRA PRASAD,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

Sl No	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1	Court of the Judicial First Class Magistrate, Tadipatri	C.C.No 3/2014	Pending Trail	U/s 147, 447, 427, 506, 384, r/w 149 IPC Section 147: Rioting, Section 447: Criminal Tresspass Section 427:Mischief Section 506: Criminal Intimidation Section 384: Extortion Section 149 :Unlawful Assembly & Common Object
2	Court of the Judl. Second Class Magistrate, Tadipatri	STC No. 54/2015	Pending Trail	U/s 160 IPC Section 160: Affray
3	Court of the Judl. Second Class Magistrate, Tadipatri	STC No 128/2013	Pending Trail	CASE PT
4	Senior Civil Judge's Court Gooty	135/2017	Pending Trail	U/s 147, 148, 307 r/w 149 IPC Section 147: Rioting Section 148: Rioting armed with deadly weapon Section 307: Attempt to murder Section 149: UNlawful Assembly & Common Object

B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of the Court and Date of order	Description of Offence(s) & punishment imposed	Maximum Punishment imposed
	NIL	NIL	NIL

శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులకు అభినందనలు

హరిణి , డి.లహరి

బెలుగుప్ప, మే 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూలులోని విద్యార్థులకు కరస్పాండెంట్, శ్రీనివాస విద్యానికేతన్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో ప్రవేశపరీక్షలకు హాజరైన విద్యార్థులు డి.హరిణి డా/ఆఫ్ శివయ్య జిల్లా 20వ ర్యాంకు సాధించింది. అదే విధంగా డి.లహరి డా/ఆఫ్ డి.జయకృష్ణ 21వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఈ పదవ తరగతి పరీక్ష సైతం అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికే గౌరీశంకర్

టిడిపిలో చేరిన గౌరీశంకర్

చిలమత్తూరు, మే 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో దశాబ్దాలుగా టిడిపిలో వుంటూ కొన్ని సంవత్సరాల క్రితం పార్టీ నుండి సస్పెండ్ అయిన గౌరీశంకర్ ఎట్టకేలకు సొంత పార్టీ అయిన టిడిపిలోకే వచ్చారు. గురువారం ఆయనకు పార్టీ శ్రేణులు కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గౌరీశంకర్ మాట్లాడుతూ టిడిపి పార్టీ తన తల్లితో సమానమని తాను టిడిపి పార్టీకి నష్టం కలిగించలేదని కానీ అధిష్టానం నిర్ణయం మేరకు గత ఏడాదిగా పార్టీకి దూరంగా వున్నానే కానీ మరోపార్టీ వైపు చేరేందుకు ప్రయత్నం చేయలేదని టిడిపి పార్టీపై తనకు గల నిబద్ధత విశ్వసనీయత అపారంగా వుందని బాబు నాయకత్వాన్ని బలపరిచి కూటమి అభ్యర్థులను అధికారంలోకి తీసుకరావాలన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు హ్యాట్రిక్ విజయం బహుమానంగా ఇచ్చేందుకు తనవంతు అహర్నిశలు కృషి చేస్తానని ప్రభాతవార్తతో చెప్పారు.

రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు ఓ వృద్ధురాలికి తీవ్రగాయాలు

- ఎక్స్‌లేటర్ వద్ద అవగాహన అవశ్యం... - భద్రత ఏర్పాటుకు ప్రయాణీకులు డిమాండ్

గుంతకల్లు అర్బన్, మే 02 ప్రభాతవార్త

గుంతకల్లు రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్ 6లో గురువారం ఉదయం ఓ ప్రయాణీకురాలైన దాదాపు 90యేళ్ల వృద్ధురాలు ఎక్స్‌లేటర్ ఎక్కబోయి ప్రమాదవ శాత్తు కిందపడి తీవ్రంగా గాయాలపాలై గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలకు చేరుకున్న సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటనకు సంబందించి క్షతగాత్రురాలు మనువడు దుర్గేష్ తెలిపిన వివరాల మేరకు... గుంతకల్లు పట్టణంలోని బీరప్పగుడి వెనుకబాగంలో గల కాలువగడ్డ వద్ద నివాసముంటున్న సదరు వృద్ధురాలు భీమమ్మ తన చిన్న కుమారుడు రాయచూరు పట్టణంలో నివాసం ఉండగా అక్కడకు వెళ్లిందన్నారు. తనకు పించన్ ఇస్తున్నారన్న సమాచారంతో రాయచూరు నుండి గుంతకల్లుకు రైలులో తనతో పాటు నానమ్మ (వృద్ధురాలు) ఇరువురు ప్రయాణించి స్థానిక రైల్వేస్టేషన్ 6వ నెంబర్ ప్లాట్‌ఫాంలో దిగామన్నారు. కాగా దాహం కావడంతో తాను తన నానమ్మకు ఇక్కడ ఉండాలని చెప్పి నీటిని తెచ్చేందుకు వెళ్లడం జరిగిందన్నారు. కాని ఇంతలో తన నానమ్మ స్టేషన్ బయటకు రావాలని తలంపుతో అమాయకత్వం తీరులో తోటి ప్రయాణీకులు ప్లాట్‌ఫాంలో ఉన్న ఎక్స్‌లేటర్‌పై ఎక్కి వెళుతున్న దృశ్యంతో తాను ఎక్స్‌లేటర్‌పై ఒంటరిగా ఎక్కేందుకు యత్నించడం తొందరబాటులో ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్రంగా గాయపడగా స్థానికంగా ఉన్న తోటి ప్రయాణీకులు గుర్తించి ఆమెకు తలకు గాయమై తీవ్ర రక్తస్రావం జరుగుతుండగా ప్రథమ చికిత్సగా తలకు గుడ్డను చుట్టి ఆమె మనవడు రాగానే అప్పగించిన వైనం చోటుచేసుకుంది. రక్తగాయాలైన సదరు వృద్ధురాలును మనవడు ఆటోలో ఇంటికి చేర్చగా కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన కుమారుడి వద్ద కొద్ది రోజులు ఉండి వస్తానని వెళ్లిన వృద్ధురాలు తన పించన్ డబ్బుల కోసం తిరిగి తన స్వగ్రామంకు చేరుకోగా రైల్వే అధికారులు ప్రయాణీకుల సౌకర్యార్థంగా చేపట్టిన చర్యలలో భాగంగా ప్రస్తుత నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఎక్స్‌లేటర్ ఎక్కడం అందుపై ప్రయాణం తెలియక వృద్ధులు, పలువురు మహిళలు ప్రమాదాల బారిన పడిన తీరులో చాలా మంది ప్రయాణీకులు అమాయకత్వం తోడుగా తొందరబాటుతో కిందపడిన సంఘటన పట్ల రైల్వే అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రతతో పాటు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు పురప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు భీమమ్మ

04ATP02_04ATP02.qxd 02-05-2024 PM 11:30 Page 1

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలమేరకే స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత ఉండాలి -ఎన్నికల అబ్జర్వర్లు

శ్రీసత్యసాయిజిల్లా,మే 02, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్‌మార్గ దర్శకాల మేరకు స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలుచేపట్టాలని శ్రీసత్యసాయిజిల్లా సాధారణ, పోలీస్ అబ్జర్వర్లు అన్నుకుమార్, ఇమ్మానెల్స్ పేర్కొన్నారు. గురు వారం వారు కదిరిలోని బాలుర ప్రభుత్వజూనియర్ కళాశాల మరియు పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం వెనుక వైపు ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవి ఎం, వివిపాట్‌లను భద్రత పరిచిన తీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే రూట్‌మ్యాప్, భద్రత ఏర్పాట్లపై కులంకుశంగా చర్చించి పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతాపరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎన్ని కల నిర్వహణలో ఏ లోపాలు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహిం చాలనిసూచించారు. పోలింగ్‌రోజు ఓటర్లకు అన్నివసతులు కల్పిం చేలా చర్యలు తీసుకోవాలని, ఈవిఎంలపై ఆయా పోలింగ్ స్టేషన్ వారీగా గుర్తులు కలిగి ఉన్న నంబర్ స్టిక్కర్లను జాగ్రత్తగా అతికించాలన్నారు. ఈ కార్యక్ర మంలో కదిరి రిటర్నింగ్ అధికారి వంశీకృష్ణ, కదిరి డిఎస్‌పి,కదిరి తహశీల్దార్ పుల్లారెడ్డి, మున్సిపల్ కమీషనర్ కిరన్‌కుమార్, పుట్టపర్తి రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్‌నరసింహులు, సెక్టార్ అధికకారులు విజయ్‌కుమార్, మహేష్, చంద్రమ్మ, బెల్ ఇంజనీర్లు నిర్మల ప్రియ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్లు

నిర్భయంగా ఓటు వేయండి.. స్వేచ్ఛాయుత పరిస్థితులు కల్పిస్తాం
- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

అనంతపురం, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా కేంద్రంలో బిఎస్ఎఫ్,ఎపిఎస్పీ 14 బెటాలియన్ అండ్ స్పెషల్ పార్టీ పోలీసులచే గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లు ఎస్పీ సైతం పాల్గొని ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతోపాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగింది. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును అర్హులైన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహనే మా లక్ష్యమ న్నారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసికెళ్లి చట్టబ ద్ధంగా పరిష్కరి ంచుకో వాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ.. గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచి ంచారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరిం చాలని ఎస్పీ పిలుపుని చ్చారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లో కాలనీవాసులతో మాట్లాడి ఓటు హక్కుపై చైత న్యం చేశారు. గౌసుల్ వారి వీధిలో ఉన్న మొరార్జీ మున్సి పల్ పాఠశాల పోలింగ్‌కేంద్రాన్ని విజిట్ చేసి తగు సచనలు చేశా రు. ఎస్పితో పాటు డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, బిఎస్ఎఫ్ ధర్మేంద్రసింగ్, 14 బెటాలి య న్, డిఎస్పీ వెంకట రెడ్డి, నగర సిఐలు రెడ్డప్ప, ధరణికిశోర్, నారాయణరెడ్డి, సిఐ జయంత్ కుమార్‌సింగ్, బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు, 14 బెటాలియన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, నగర పోలీసులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వద్దు
-జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, మే 02, ప్రభాతవార్త ప్రతినిధి:

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వద్దని, అందుకు తగ్గట్టు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవా లని శ్రీసత్యసాయి జిఆల్ల ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. గురు వారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని నిడుమామిడి, రాచువారిపల్లి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి తగు ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్ గురి ంచి ఆరా తీశారు. ఆయా గ్రామాలలో గత ఎన్నికలలో తలెత్తిన సంఘట నలను సమీక్షించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల ను తరచూ సందర్శించి ప్రజ లకు భరోసా కలిగేలా కృషి చేయాలని, ఎన్నికల వేళ అల్ల ర్లు, గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు సిఐ రాగిరి రామయ్య, ఎస్ఐ కృష్ణ మూర్తి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలీసులకు సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవరెడ్డి

యువత ఓటు విలువ తెలుసుకో
- ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్‌కృష్ణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 2 ప్రభాతవార్త

నగరంలోని స్థానిక పాతూరులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతపురం కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అనంతపురం ఆధ్వర్యంలో ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రా స్ సొసైటీ కార్యదర్శి మోహన్‌కృష్ణ, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవసా పకులు సుంకర రమేష్ పాల్గొని మాట్లాడుతూ యువతకు ఓటింగ్ సరళి, ఓటు హక్కు వినియోగం అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని, పౌరుడు ఓటు హక్కును కలిగి వుండాలని ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న పోలింగ్‌లో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగి ంచుకుని దేశ నిర్మాణంలో తమవంతు పాత్రను యువత రాజకీయాల్లోకి రానున్న ఎన్నికల్లో పాల్గొనడం మరియు తామే ఎన్నికల క్షేత్రంలో ప్రాతినిధ్యం వహిం చాలని, పటిష్టమైన రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని జాతి గర్వించదగ్గ ప్రభుత్వ నిర్మా ణం ఏర్పాటు చేసిన పరిపాలన అందించాలన్నారు. ఎన్నికల్లో ధన, వస్తు ఇతరత్ర ప్రలోభాలకు గురికాకుం డా స్వచ్ఛంధంగా నీతి నిజాయి తీతో నిబద్ధదతో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపా రు. అలాగే యువతతో ఓటర్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యద ర్శులు జి.న ందిత, కె.మహేంద్ర, పవన్, ఎస్.మంజుల, నేను యూకేంద్ర జాతీయ వాలంటీర్, కురువ జయమారుతి, కురబ దివ్యతేజ, రెడ్‌క్రాస్ వాలంటీర్లు సాకే రాజా, శ్రీను, పవన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రుద్రం పేటను అన్ని విధాలా అభివృద్ధి చేశాం.. - ఓటు వేసి ఆశీర్వదించండి
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ / రూరల్, మే 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పంచాయితీలో ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సహకారంతో అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఐదేళ్లలో రూ.1045 కోట్లతో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలతోపాటు అత ర్గత రోడ్లు నిర్మించామన్నారు. అనంతపురం నగరానికి ఢీటుగా రుద్రం పేట పంచాయితీని తీర్చి దిద్దామన్నారు. గత పాలకులు రుద్రం పేటపం చాయి తీలో కనీస సదుపాయాలు కూడా కల్పించలేక పోయారన్నారు. అందుకు భిన్నంగా అన్ని కాలనీలతోపాటు శివారు ప్రాంతాల్లో కూడా రోడ్లు, డ్రైనే జీలను ఏర్పాటు చేశామని మీ కళ్లముందు జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. రుద్రంపేట పంచా యితీకి శాశ్వత తాగు నీటి సమస్యపరిష్కా రానికై ప్రత్యే క పైప్‌లైన్‌ను పిఎబి ఆర్ ద్వారా తీసుకొస్తున్నామని, త్వరలోనే అన్ని కాలనీలకు మంచినీటిని అందిస్తామని పేర్కొన్నారు ఈ సందర్భంగా అడుగడుగునాప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. కార్యక్రమంలో పలువురు ప్రజా త్రినిధులతో పాటు పెద్ద ఎత్తున వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

రాప్తాడులో ఐదేళ్లు తోపుదుర్తి మాఫియా రాజ్యమేలింది
- అవినీతి సొమ్ము తిని బలిసిన మీ చేత అన్ని కక్కిస్తాం - ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా
- ఎన్నికల్లో ప్రచారంలో పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు

రాప్తాడు, మే 2 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లు తోపుదుర్తి మాఫజ యా రాజ్యమేలిందని, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్య లు చేశారు. ఎ న్నికల ప్రచారంలో ఆమె విమర్శనాస్త్రాలు మరింత పెంచారు. గురువారం రాప్తాడు మండలం రామినేపల్లి, లింగన పల్లి, బొమ్మేపర్తి, బుక్కచర్ల, జి.కొత్తపల్లి గ్రామాల్లో ఆమె విస్తృ తంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఆమెకు ఘనస్వాగతం లభించింది. కొన్ని చోట్ల భారీ గజమాలతో స్వాగతం పలికారు. గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహించారు. అలాగే కొన్ని చోట్ల ఇంటి ంటా ప్రచారం నిర్వహించారు. కూటమి విడుదలచేసిన మేనిఫె స్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ ఐదేళ్లలో దోచుకుని బలిసిన మీ చేత అంతా కక్కిస్తామని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. మా కార్యకర్తలను ఇబ్బంది పెడు తున్న ఏ ఒక్కరిని కూడా వదలేది లేదని ఆమె హెచ్చరించారు. గ్రామాల్లో మేము చేసిన మంచి చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

టిడిపి నుంచి వైసీపీలోకి చేరిక

శింగనమల, మే 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెక్రా యుపేట పంచాయితీ పరిధిలోని పి.బండమీదపల్లి గ్రామానికి చెం దిన పలువురు టిడిపి నాయ కులు వైఎస్ఆర్‌సిపిలోకి గురు వారం బండమీదపల్లి, శెట్టి పల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గుళ్లేగోపి, చికెళ్ల గోపాల్, కాయల సతీష్, నీరు గంటి రాములకు నాలుగు కుటుంబాలు చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి వారికిపార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈక ఆర్యక్రమంలో గ్రామానికి చెందిన చిక్కెర్ల మహేంద్ర, గంగయ్యలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపిలోకి చేరుతున్న వారితో ఆలూరుసాంబశివారెడ్డి

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

యల్లనూరు, మే 2 ప్రభాతవార్త

ఎన్నికలు ప్రశాంతంగా జరి గేలా చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశిం చారు. గురువారం ఆయన మండలంలోని నీర్జాం పల్లి గ్రామంలోని పోలింగ్ కేం ద్రాల ను పరిశీలించారు. సాధా రణ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేం ద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు అన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేం ద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్, తదితర వాటిని కల్పించాలని సూచించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎంపిడిఒ వీర్రాజు, తహశీల్దార్ జయప్రసాద్, సిఐ సుబ్రమణ్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పోలీసుల తనిఖీలో పట్టుపడ్డ రూ.2 వేల కోట్లు
- డాక్యుమెంట్లను పరిశీలించి ఆర్బీఐ డబ్బుగా గుర్తించిన ఆధాయపుశాఖ అధికారులు

కంటైనర్లను నిలిపివేసిన పోలీసులు

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

పట్టుపడ్డ నగదుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న అధికారులు.

పామిడి, మే 02 ప్రభాతవార్త

పోలీసుల వాహనాల తనిఖీలో రూ.2 వేల కోట్లు నగదు పట్టుపడ్డ సం ఘటన గురువారం మండల పరిదిలోని గజరాంపల్లి, గుత్తి మండలం కరిడి కొండ జాతీయరహదారిపై చోటుచేసుకుంది. పోలీస్ స్టిక్కర్లతో వెళ్తున్న కంటైనర్లను పోలీసులు అనుమానంతో నిలిపి తనిఖీ చేసి ఒక్కో కంటైనర్‌లో రూ.500 కోట్లు నగదు ఉన్నట్లు గుర్తించారు. ఈసందర్భంగా సిఐ రాజశేఖ ర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్బీఐ వారి ఉత్తర్వుల మేరకు కేరళ రాష్ట్రం కొచ్చిన్ నుండి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు బందోబస్తు మద్య కంటైనర్లలో నగదును తరలిస్తున్నట్లు సంబందిత అధికారుల ద్వార తెలుసుకుని విష యాన్ని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తెలియజేశాన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో భారత ఎన్నికల సంఘం నియమ నిబందనలను అనుసరించి రూ.10 లక్షలకు పైగా నగదు గుర్తిం చటం కారణంగా జిల్లా ఆధాయపుశాఖ అధికారుల ద్వార తనిఖీ చేయించి కంటైనర్లను పంపించాలన్న ఉద్దేశ్యంతో వారికి సమాచారం అందించామని స్పందించిన జిల్లా ఆధాయపుశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని లభించిన రూ.2 వేల కోట్ల నగదుకు సంబందించి డాక్యుమెంట్స్‌ను పరిశీలి ంచి ఐసిఐసి బ్యాంకు రూ.500 కోట్లు, ఐడిబిఐ బ్యాంకు రూ.500 కోట్లు, పెడరల్ బ్యాంకు రూ.1000 కోట్ల నగదును హైదరాబాద్‌లోని ఆర్బీఐకి తీసుకెళ్తున్నట్లు నిర్ధారించటం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నగదును రిలీజ్ చేసి కంటైనర్లలో పంపించటం జరిగిందని సిఐ రాజశేఖర్‌రెడ్డి వెల్లడించారు.

తోపుదుర్తి మనోరమరెడ్డిని సన్మానించిన ఎంపిటిసి గౌస్ కుటుంబ సభ్యులు

అనంతపురం రూరల్, మే 02 ప్రభాతవార్త:

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి భార్య తోపుదుర్తి మనోరమరెడ్డి సిండికేట్‌నగర్‌కు విచ్చేసిన సందర్భంగా ఆమెను రాచానపల్లి ఎంపిటిసి 2 గౌస్ కుటుంబ సభ్యులతో కలసి ఆమె కు పుష్పగుచ్చాం అందజేసిన ఘనంగా సన్మానించారు.

తోపుదుర్తి మనోరమరెడ్డిని సన్మాని స్తున్న ఎంపిటిసి గౌస్ కుటుంబ సభ్యులు

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

పుట్లూరు, మే 2 ప్రభాతవార్త

మండలంలోని సమస్యా త్మక గ్రామాలైన గరుగు చింతలపల్లి, కోమటికుంట్ల గ్రామాల్లో గురువారం సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ బల గాలతో కవాతు నిర్వహిం చా రు. జిల్లా ఎస్పి అమిత్‌బ ర్దర్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల్లో భద్రత కల్పించేందుకు కవాతు నిర్వహిం చినట్లు తెలిపారు. అదేవిధంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎవరైనా అక్రమంగా మద్యం, నగదు, తదితర వాటిని తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకో వాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘా తం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ, ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

అన్నివర్గాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే
- గుంతకల్లు వైసీపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి
- వైసీపీలో చేరిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు

పామిడి, మే 02 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు వైసీపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పామిడి పట్టణానికి చెం దిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు గురువారం తన అనుచ రులతో పెద్దఎత్తున గుంతకల్లుకు తరలివెళ్ళి గుంతకల్లు సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరగా వారందరికీ ఆయన కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వై.వెంకట్రా మిరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసమే వైసీపీ ఆవిర్భవించిందని తెలియజేస్తూ మాదిగల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి ఉందన్నారు.

వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించి పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యేగా నన్ను (వై.వెంకట్రామిరెడ్డి) తిరిగి గెలిపించాలని కోరారు. వైసీపీలో చేరిన సాకే ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ వర్గకరణకు మద్దతు ఇస్తామని మాదిగల అభ్యున్నతికి పాటుపడుతామని కొన్నేళ్ళుగా హామీలు గుప్పించిన చంద్రబాబునాయుడు మాదిలను కేవలం ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుని అణచివేతకు గురిచేశారని ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గకరణే మా లక్ష్యం అని వర్గీకరణకు సహకరించే పార్టీకే మాసం పూర్ణ మద్దతు ఉంటుంద న్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ముఖ్య మంత్రి జగన్మో హన్‌రె డ్డితో కలిసి చర్చించారని వైసీపీ ఎస్సీ వర్గకర ణకు మద్దతును ఇస్తూ కేంద్ర ప్రభుత్వ సహకా రంతో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టించి ఆమోదిం పజేస్తామని ఆయన హామి ఇవ్వటం జరిగిందని అందువల్ల రాష్ట్రం లోని మాది గలంతా వైసీసీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తూ ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని తిరిగి గెలిపించుకుని మాదిగల సత్తాను చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు. అనం తరం ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, కార్యకర్తలు వై.వెం కట్రామిరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు.

వైసీపీలో చేరిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో వై.వెంకట్రామిరెడ్డి

ఘనంగా శ్రీసాయినాథుని పల్లకి సేవ

యల్లనూరు, మే 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరి డిసాయి బాబా ఆలయం లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తది తర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. మధ్యా హ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్ర మాలు నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించు కుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజ ౌ ఎన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

తిరుమలాపురంలో నలుగురు వాలంటీర్లు రాజీనామా

యల్లనూరు, మే 2 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలా పురం గ్రామ పంచాయతీకి సంబంధించి నలుగురు వాలం టీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ వీర్రాజుకు అందచేశారు.

ఎంపిడిఒకు రాజీనామా పత్రాలను అందచేస్తున్న వాలంటీర్లు

ఎస్‌టి సెల్ నేతపై టిడిపి నేతల దాడి అప్రజాస్వామికం
- ఎన్నికల్లో ఎస్టీల సత్తా ఏమిటో టిడిపికి చూపిస్తాం - వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్

అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, ఎస్టీ సెల్ నాయకుడు నగేష్‌పై టీడీపీ నేతలు దాడి అప్రజాస్వామికమని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్ పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో గురువారం ఆయన యువజన విభాగం నేతల సాకే మురళీ, సాకే ఆనంద్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రూరల్ పంచాయితీకి చెందిన వైసీపీ సీనియర్ నేత నగేష్‌పై టిడిపి నేతలు కళ్లల్లో కారం చల్లి చంపే ప్రయత్నం చేశారన్నారు. నింధితులను పోలీసులు అదుపులోకి తీసుకుంటే టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ నింధజతులకు మద్దతుగా ధర్నా చేయడం సిగ్గు చేటు అన్నారు. దళిత నేతపై దాడిని ఖండించాల్సిన దగ్గుపాటి వాటిని ప్రోత్సహించేలా వ్యవహరించారు. ప్రస్తుత ఎన్నికల్లో గిరిజనులసత్తా ఏమి టో టిడిపి అభ్యర్థులకు చూపి స్తామని తెలిపారు. అనంత పురం నగరం ప్రశాంతంగా ఉం డాలంటే అనంత వెంకట రామి ండ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొ న్నారు. గత ఐదేళ్లుగా అనం తపురం నగరం ఎంతో ప్రశాంత ంగాఉందని మరోమారు ఇదే ప్రశాంత కొనసాగాలంటే ఎమ్మె ల్యే అనంత వె ంకటరా మిరెడ్డి ెగలిస్తేనే సాధ్యమ వుతుంద న్నారు. విలేకర్ల సమావేశంలో పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుజ్జల లక్ష్మణ్

వైసీపీలోకి పలువురి చేరిక

కదిరి, మే 02 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలానికి చెంది న పలువురి టిడిపి నాయకులు వైసీపీలో చేరారు. గురువారం స్థానిక న